సామాజిక యాత్రకు నీరాజనం



జనప్రభంజనం: సామాజిక బస్సు యాత్రలో భాగంగా గురువారం పామర్రు నాలుగు రోడ్ల కూడలిలో జరిగిన బహిరంగ సభకు వేలాది సంఖ్యలో హాజరైన ప్రజలు

బడుగుల కోట పామర్రులో గురువారం వైఎస్సార్ సీపీ నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్రకు జనం పోటెత్తారు. పామర్రు జనసంద్రమైంది. నియోజకవర్గంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రజలు జగనన్న పాలనలో తమకు జరిగిన మేలుకు కృతజ్ఞతలు చెప్పుకునేందుకు భారీ సంఖ్యలో తరలివచ్చారు. పల్లెలన్నీ పండుగ వాతావరణంతో శోభిల్లాయి. జనం తిరునాళ్లకు తరలివచ్చినట్టు ట్రాక్టర్లు కట్టుకుని మరీ సభా ప్రాంగణానికి వచ్చారు. అక్కచెల్లెమ్మలు తమ అభిమాన నేతలపై పూలవర్షం కురిపించారు. సభలో ప్రియతమ నేతల ప్రసంగాలను ఆసాంతం ఆసక్తిగా విన్నారు. బడుగులకు రాజ్యాధికారం కల్పించిన జగనన్నకు జేజేలు పలికారు. సభా ప్రాంగణం అంతా జై జగనన్న నినాదాలతో మార్మోగింది. నేతల ప్రసంగాలకు యువకులు ఈలలు వేసి సందడి చేశారు. నేతలకు అభిమానులు బత్తాయి పండ్లతో వేసిన భారీ గజమాల విశేషంగా ఆకట్టుకుంది.

-సాక్షి నెట్‌వర్క్



ఫలమాల: ప్రియతమ నేతలకు భారీ బత్తాయి పండ్ల దండ వేసిన అభిమానులు



ఘనస్వాగతం: ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌కు పూలవర్షంతో స్వాగతం పలుకుతున్న మహిళలు



పల్లె పండుగ: ట్రాక్టర్లపై బహిరంగ సభకు తరలివస్తున్న పామర్రు నియోజకవర్గ ప్రజలు



సామాజిక స్వరభేరి: ప్రసంగిస్తున్న మంత్రి జోగి రమేష్, వేదికపై ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



క్లిక్..క్లిక్..: బహిరంగ సభ దృశ్యాలను సెల్ కెమెరాలో బంధిస్తున్న అక్క చెల్లెమ్మలు



జనోత్సాహం: డివైడర్‌పై నిలబడి తమ అభిమాన నేతల ప్రసంగాలను ఆసక్తిగా వింటున్న ప్రజలు

క్లుప్తంగా

న్యాయం దృష్టిలో అందరూ సమానులే

జిల్లా జడ్జి సుబ్రహ్మణ్యం



గుడివాడటౌన్: న్యాయం దృష్టిలో అందరూ సమానమేనని, 11వ అదనపు జిల్లా జడ్జి జి.సుబ్రహ్మణ్యం అన్నారు. జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు ఉద్యోగులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మండల న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అర్హులందరూ ఉచిత న్యాయసేవలు పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి గాయత్రీదేవి, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, న్యాయవాదులు, కోర్టు ఉద్యోగులు, న్యాయవాద గుమస్తాలు, కక్షిదారులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

గుడివాడ టౌన్(నందివాడ): జాతీయ గ్రంథాలయ వారోత్సవాల బ్రోచర్‌లను గురువారం ఆవిష్కరించారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో నందివాడ శాఖా గ్రంథాలయ అధికారి లంకపల్లి జయరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ ఆధ్వర్యంలో వాటిని ఆవిష్కరించారు.

వైఎస్సార్ బీమా నగదు చెల్లింపు

గుడివాడటౌన్: స్థానిక పెద్దవీధికి చెందిన సిరికి వెంకట రమణ(45) ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా సొమ్ము రూ.10 వేలు అందజేశారు. వైఎస్సార్‌సీపీ బూత్ కన్వీనర్‌ల నియోజకవర్గ అధ్యక్షుడు కె.ఆంజనేయ ప్రసాద్ ఈ మొత్తాలను గురువారం అందజేశారు. కార్యక్రమంలో పూడి వెంకటేశ్వరరావు, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టేబుల్ టెన్నిస్ పోటీల్లో గౌతమ్ విద్యార్థుల ప్రతిభ



గుడివాడటౌన్: రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టేబుల్ టెన్నిస్ పోటీలలో కేకేఆర్ గౌతమ్స్ విద్యార్థిని తృతీయ బహుమతి సాధించినట్లు ప్రిన్సిపాల్ టి.లక్ష్మీప్రసాద్ తెలిపారు. గురువారం విజయం సాధించిన క్రీడాకారిణి కె.మోక్షజను కోచ్ ఎస్‌కే గౌస్ బాషాను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్కూల్ గేమ్ పెడరేషన్ ఈనెల 5 నుంచి 7వ తేదీ వరకు గుంటూరులో నిర్వహించిన అండర్-19 బాలికల టేబుల్ టెన్నిస్ పోటీల్లో తమ పాఠశాలకు చెందిన మోక్షజ విజయం సాధించిందన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

గుడివాడటౌన్: ఆర్టీసీ ప్రయాణికులు తమ ఇబ్బందులు, సూచనలు, సలహాలు ఇచ్చేందుకు శుక్రవారం డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ డి.రాజేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు తమ సమస్యలను ఉదయం 11.30 నుంచి 12.30 గంటల వరకు 99592 25464కు తెలియపర్చవలసిందిగా కోరారు.

భీమేశ్వరస్వామి ఆలయ ఆదాయం రూ.3.85 లక్షలు

గుడివాడటౌన్: స్థానిక బంటుమిల్లి రోడ్డులో ఉన్న శ్రీ భీమేశ్వరస్వామి దేవస్థానం హుండీ కానుకల ఆదాయం ఏడు నెలల కాలానికి రూ.3 లక్షల 85 వేల 204 వచ్చినట్లు ఆలయ ఈఓ నటరాజన్ షణ్ముగం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొల్లేటి కోట ఆలయ ఈఓ కేవీ గోపాలరావు, భక్తుల సమక్షంలో హుండీ కానుకలు లెక్కించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చందరాల హరి రాంబాబు, పాలక మండలి సభ్యులు టీఎస్‌వీ సాంబశివరావు, భక్తులు పాల్గొన్నారు.

14న వాహనాల వేలం

తోట్లవల్లూరు: ఉయ్యూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పరిధిలో స్వాధీనం చేసుకున్న మోటారు వాహనాలను ఈ నెల 14 వ తేదీ ఉదయం 9 గంటలకు కార్యాలయ ఆవరణలో బహిరంగ వేలం వేస్తున్నట్లు ఉయ్యూరు సెబ్ సీఐ ఖదీర్ తెలియజేశారు. ఆసక్తి కలిగిన వారు రూ.వెయ్యి డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని, పూర్తి వివరాలకు సెబ్ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

కానుకొల్లు శ్మశానవాటికలో షెడ్ ఏర్పాటు

మండవల్లి: మండలంలోని కానుకొల్లు శ్మశానవాటికలో కలిదిండి నాగేశ్వరరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కె.కాశీవిశ్వేశ్వరరావు రూ.3 లక్షలతో షెడ్ నిర్మించారు. గ్రామ పెద్దల సమక్షంలో గురువారం దీనిని ప్రారంభించారు.

వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్ సీపీని గెలిపించాలి

గుడివాడరూరల్: వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్ సీపీని గెలిపించి మరోసారి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని ఎంపీపీ గద్దే పుష్పరాణి అన్నారు. మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో గురువారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి కరపత్రాలు పంచుతూ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం పేదలకు అందించని విధంగా పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసిన ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ అన్నారు. ప్రజలకు గ్రామ స్థాయిలోనే అన్ని రకాల విద్య, వైద్య, ఆరోగ్య, తదితర ప్రభుత్వ సేవలను సచివాలయ ఉద్యోగులు, వలంటీర్ల ద్వారా అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్వం పేద వర్గాలకు అందజేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, నామినేటెడ్ పదవుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కల్పించిన సముచిత స్థానాల గురించి గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి వివరించామన్నారు. ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో గుడివాడ నియోజకవర్గ ఎమ్మెల్యేగా మరోసారి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)ని గెలిపించేందుకు కార్యకర్తలు ఇప్పటి నుంచే సైనికుల్లాగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మేకల సత్యనారాయణ, మండల సచివాలయాల కన్వీనర్ కారే జోసఫ్, కోఆప్షన్ సభ్యుడు సురేష్ పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాం

గుడివాడ టౌన్(నందివాడ): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి అధికారం చేపట్టాక ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని ఎంపీపీ పెయ్యల ఆదాం అన్నారు. నందివాడ మండలం జనార్దనపురం గ్రామంలో ఏపీకి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల పట్టికను ఆవిష్కరించారు. ఆదాం మాట్లాడుతూ గత నాలుగున్నర ఏళ్ల వైఎస్ జగన్ మోహనరెడ్డి పాలనలో నందివాడ మండలం జనార్దనపురం గ్రామానికి సంబంధించి 1477 మంది లబ్ధిదారులకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో రూ.31 కోట్లు ప్రయోజనం కల్పించామన్నారు. అదికాక ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు రూ.4 కోట్లు మొత్తం 35 కోట్ల రూపాయలు ఈ గ్రామ ప్రజలకు, అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చుచేసినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, వైస్ ఎంపీపీలు పూడి సుధాకరరావు, జయరాజు, నాయకులు కందుల నాగరాజు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కొండపల్లి కుమార్‌రెడ్డి, దేశిరెడ్డి రామ్మోహనరెడ్డి, సర్పంచ్ దారం మరియమ్మ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం

గుడ్లవల్లేరు: పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం అని ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి అన్నారు. పల్లెకు పోదాం కార్యక్రమం కింద వడ్లమన్నాడులో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల వలన లబ్ధి పొందిన లబ్ధిదారులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కేడీసీసీబీ జిల్లా డైరెక్టర్ పడమటి సుజాత, ఎంపీడీఓ డి.శ్రీనివాస్, తహసీల్దార్ అబ్దుల్ రెహ్మాన్ మస్తానా, ఎంపీపీ కొడాలి సురేష్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శాయన రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు నాగు, వ్యవసాయ సలహా కమిటీ జిల్లా డైరెక్టర్ పెన్నేరు ప్రభాకరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు శేషం గోపి, సర్పంచులు కటికల జ్యోతిలత, వీర్నాల లక్ష్మణరావు పాల్గొన్నారు.

పల్లెకు పోదాం కార్యక్రమం విజయవంతం చేయాలి

గుడివాడరూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పల్లెకు పోదాం కార్యక్రమాన్ని మండల, గ్రామస్థాయి అధికారులు విజయవంతం చేయాలని ఎంపీడీవో అనగాని వెంకటరమణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పల్లెకు పోదాం కార్యక్రమం విజయవంతం చేసేందుకు మండల, గ్రామస్థాయి అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర విషయాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రజలకు ఏపీ అంశాల్లో గ్రామాల వారీగా వివరించాలో అధికారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి మళ్లీ జగనన్నే కావాలి

ముదినేపల్లి రూరల్: ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రిగా కొనసాగాల్సిన ఆవశ్యకత ఉందని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. మండలంలోని వడాలిలో ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. తొలుత వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం సచివాలయం వద్ద జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. జగనన్నే రాష్ట్రానికి ఎందుకు కావాలనే బ్రోచర్లను ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీ చొప్పర సునీత, సర్పంచ్ మరీదు దుర్గశ్రీ, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే కావాలి

కైకలూరు: నాలుగున్నరేళ్ల అభివృద్ధి, సంక్షేమ పాలనపై రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ సంయుక్తంగా గురువారం ప్రారంభించారు. కైకలూరు మండలం ఆటపాక సచివాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి, 24 పేజీలతో ముద్రించిన ప్రత్యేక బుక్‌లెట్‌ను పంపిణీ చేశారు.



వడాలిలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, జెడ్పీటీసీ కురేళ్ళ బేబీ, సర్పంచ్ తలారి మణి, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భట్రాజు శివాజీ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉనికిలిలో...

మండవల్లి: ఉనికిలిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం గురువారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల ప్రదర్శన బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎంపీపీ గుమ్మడి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు.

చట్టాలపై అవగాహన అవసరం

కైకలూరు: విద్యార్థి దశ నుంచి ప్రతిఒక్కరూ చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని కైకలూరు జూనియర్ సివిల్ జడ్జి బి.శ్రీనివాసు చెప్పారు. జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా కైకలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల లీగల్ సెల్, బార్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. కైకలూరు పట్టణ సీఐ ఆకుల రఘు మాట్లాడుతూ దిశ యాప్ మహిళల రక్షణలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంవీవీ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఎంఎస్ఎస్ రాజు, సంయుక్త కార్యదర్శి చావలి శంకర్‌శాస్త్రి, ప్యానల్ అడ్వకేట్ పి.పవన్‌కాంత్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

■ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు

గుడివాడరూరల్: లైసెన్స్‌లు లేకుండా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్ హెచ్చరించారు. గుడివాడ పట్టణంలోని బస్టాండ్ సెంటర్, ఏలూరు రోడ్, నెహ్రూచౌక్ సెంటర్లలో గురువారం జిల్లా ఎస్పీ జాషువా ఆదేశాల మేరకు గుడివాడ డీఎస్పీ పి.శ్రీకాంత్ పర్యవేక్షణలో ట్రాఫిక్ పోలీసులతో కలసి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లైసెన్స్‌లు లేకుండా, మద్యం తాగి వాహనాలు నడిపే వాహనదారులకు, డ్రైవర్లకు అవగాహన కల్పించారు.

■ అసమానతలు లేని అభివృద్ధే లక్ష్యం

గుడివాడరూరల్: అసమానతలు లేని అభివృద్ధి కోసం ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర ప్రారంభించినట్లు సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లోకనాథం అన్నారు. సీపీఎం ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర గురువారం కలిదిండి మీదుగా గుడివాడకు చేరుకుంది. గుడివాడ సీపీఎం కార్యదర్శి ఆర్సీపీ రెడ్డి మున్సిపల్ కార్యాలయం వద్ద ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉమామహేశ్వరరావు, సీపీఎం నాయకులు ధనలక్ష్మి, ఏవీ నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు వి.జ్యోతి, పవన్, జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు పాల్గొన్నారు.

■ రాగి వైరు దొంగల అరెస్టు

తోట్లవల్లూరు: విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్‌లో రాగి వైరు చోరీ చేస్తున్న దొంగలను పట్టుకున్నట్లు తోట్లవల్లూరు ఎస్ఐ పి.విశ్వనాథ్ తెలియజేశారు. మండల కేంద్రమైన తోట్లవల్లూరుతోపాటు వల్లూరుపాలెం, రొయ్యూరు గ్రామాల పరిధిలో ఇటీవల సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్స్‌లో రాగివైరు చోరీకి గురైంది. దీనిపై ట్రాన్స్‌కో అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించి తోట్లవల్లూరు శివారు కలాసుమాలపల్లికి చెందిన చింతలపూడి కనకరత్నం, లింగాబత్తిన అరుణ్‌కుమార్, మాతంగి సుధీర్, గండి సందీప్‌తో పాటు మరో మైనర్ బాలుడిని చోరీకి బాధ్యులుగా గుర్తించి గురువారం అరెస్టు చేశారు. వారి నుంచి 60 కిలోల రాగివైరు, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

■ మండవల్లికి చేరిన గుణదల మాత

మండవల్లి: విజయవాడ గుణదల మాత 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భైరవపట్నం విచారణలో ఉన్న మండవల్లిలో గుణదల మాత గురువారం ప్రవేశించారు. ఈ సందర్భంగా మేళ తాళాలు, బాణసంచా, కోలాటాలతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఫాదర్ కిషోర్, సహాయ గురువు వినయ్, సర్పంచ్ మెండా ఝాన్సీ, సురేష్, ఏసుదాసు, మరియదళ సభ్యులు, గ్రామస్తులు, ఉపదేశకులు, సంఘస్తులు పాల్గొన్నారు.

■ మండవల్లి శ్మశానవాటికలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు

మండవల్లి: మండవల్లి శ్మశానవాటికకు వెళ్లే రహదారిని ఉపాధి హామీ నిధులు రూ.5 లక్షలతో నిర్మిస్తున్నారు. గతంలో ఈ రహదారి చినుకు పడితే చిత్తడిగా మారి బురదకయ్యగా ఉండేది. మృతి చెందిన వారికి దహనసంస్కారాలు చేయడానికి సైతం ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం సీసీ రోడ్డు నిర్మాణం జరుగుతుండటంతో సమస్యలు తీరుతాయని భావిస్తున్నారు.

■ గ్రామాల్లో వచ్చిన మార్పులను గుర్తించాలి

కలిదిండి: వైఎస్సార్ సీపీ పాలనలో గ్రామాల్లో వచ్చిన మార్పులను ప్రజలు గుర్తించాలని ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు అన్నారు. మండలంలోని సంతోషపురం గ్రామంలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కుమారుడు వినయ్, నాయకులతో కలసి పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, సర్పంచ్ ద్రోణాద్రి నాగలక్ష్మి, వైస్ ఎంపీపీలు కట్టా నాగలక్ష్మి, కూసంపూడి కనక దుర్గారాణి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని రమేష్, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పాము రవికుమార్, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు గద్దె ఆనంద్‌కుమార్, ఎంపీటీసీ ఏడుకొండలు, బీసీ నాయకులు కొల్లాటి సత్యనారాయణ, సర్పంచ్‌లు మసిముక్కల మారుతి ప్రసన్న, బత్తిన ఉమామహేశ్వరరావు, ఆల రాము పాల్గొన్నారు.

కార్మికులకు బీమా పత్రాలు పంపిణీ



బీమాపత్రాలు అందజేస్తున్న మండలి హనుమంతరావు, గోకరకొండ బలరామ్

గుడివాడటౌన్: గుడివాడ పట్టణ పండ్ల వర్తకులు, చిన్నకారుల స్టాండ్ యూనియన్ డ్రైవర్లకు గురువారం జీవనజ్యోతి ఇన్సూరెన్స్ బాండ్లను పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, పండ్ల వర్తక సంఘం గౌరవ అధ్యక్షుడు గోకరకొండ బలరామ్ ఆధ్వర్యంలో ఈ పత్రాలను కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం ఈ బీమా, హెల్త్ కార్డులు అందజేశామన్నారు. వర్తక సంఘం గౌరవ అధ్యక్షుడు గోకరకొండ బలరామ్ తన తండ్రి జ్ఞాపకార్థం దీనికి చెల్లించాల్సిన రుసుము చెల్లించి 500 మంది వర్తక సంఘం చిరు వ్యాపారులకు, టాక్సీ డ్రైవర్‌లకు అందజేశారన్నారు. కార్యక్రమంలో పెద్ది కిషోర్, బి.నాగేశ్వరరావు, వి.వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.50 వేలు విరాళం



రూ.50 వేలు అందజేస్తున్న టీడీ ప్రసాద్

గుడివాడటౌన్: స్థానిక బంటుమిల్లి రోడ్డులో ఉన్న శ్రీ భీమేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధికి రూ.50 వేలు విరాళంగా భక్తులు అందజేసినట్లు ఆలయ ఈఓ నటరాజన్ షణ్ముగం గురువారం తెలిపారు. సీనియర్ జర్నలిస్టు తోట ప్రసాద్(టి.డి.ప్రసాద్) ఈ మొత్తాన్ని అందజేసినట్లు వివరించారు. ఆలయ అభివృద్ధికి భక్తులు ముందుకు రావాలని ఈఓ కోరారు. అనంతరం తోట ప్రసాదును ఆలయ పాలక వర్గ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చందరాల హరిరాంబాబు, పాలక మండలి సభ్యులు టీఎస్‌వీ సాంబశివరావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జోగా సూర్యప్రకాశరావు, భక్తులు పాల్గొన్నారు.

12 మద్యం సీసాలు స్వాధీనం

తోట్లవల్లూరు: మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు తోట్లవల్లూరు ఎస్ఐ పి.విశ్వనాథ్ తెలియజేశారు. మండలంలోని దేవరపల్లిలో మద్యం అక్రమంగా విక్రయిస్తున్న సోమన పరశురామయ్యను గురువారం అదుపులోకి తీసుకుని 12 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.